అర్హులందరికీ సంక్షేమ పథకాలు

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ.. అందరికీ మేలు చేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. ఎస్.కోట మండలం, పెదఖండేపల్లి గ్రామ సచివాలయం పరిధిలో 280వ రోజు 'గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం' బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే కడుబండి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబం సంతోషంగా ఉండటమే వైఎస్సార్సీపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా వర్తించిన పథకాల ప్రయోజనాలు, ప్రభుత్వ విధానాలు, ప్రస్తుత వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలన, గత టీడీపీ ప్రభుత్వ పాలన వ్యత్యాసాలను గుర్తించాలన్నారు. సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అట్టడుగు స్థాయిలో ప్రతి ఒక్క పౌరునికి నేరుగా చేర్చే ప్రతినిధిగా భాగం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. పెదఖండేపల్లి బీసీ కాలనీ ప్రజలు సీసీ కాలువ, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని కోరగా తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు మోపాడ కుమార్, పట్టణ అధ్యక్షుడు షేక్ రెహ్మాన్, సర్పంచులు కూనిరెడ్డి వెంకటరావు, మంచిన శివకోటి, జె.సి.ఎస్ మండల ఇంచార్జ్ వాకాడ సతీష్, ఏఎంసీ డైరెక్టర్ పార్వతి, ఎస్.కోట మేజరు పంచాయతీ వార్డు సభ్యులు కోసూరి భారతి, గనివాడ శ్రీను, పాపారావు, ఎంపీటీసీ కదారి అప్పయ్య, సీనియర్ నాయకులు ఎస్.కోట తలారి అనంత, ఆవాల కృష్ణ, తదితర్లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కు మంచి స్పందన

సుమారు 450 రోగులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండలం కొర్లం సచివాలయం లో బుధవారం నాడు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నకు మంచి స్పందన లభించింది. సుమారు 450 రోగులకు గర్భాం పి హెచ్ సి వైద్యాధికారులు అనిల్ కుమార్ రెడ్డి, అజయ్ కుమార్ లు వైద్య పరీక్షలు నిర్వహించారు. 600 రోగులు రిజిస్ట్రేషన్ చేయగా 450 రోగులు హాజరు అయ్యారు. రోగులుకు అన్నిరకాలు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రోగులుకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లుచేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నకు రోగులు నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమం ఉదయం తొమ్మిది గంటలు నుండి సాయంత్రం 5 గంటలు వరకు జరిగింది. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బి పార్వతి, ఎం పి డి ఓ రత్నం, తహసీల్దార్ విజయ్ భాస్కర్, ఏఓ శ్రావణ్ తేజ, ఏపిఓ పెదప్పల నాయుడు, ఏఇ వెంకటరమణ, మండల వై సీపీ నాయకులు బి నరేష్ కుమార్, టి వేణుగోపాల రావు, కె వెంకటరావు, బి సురేష్,ఎంపీటీసీ సావిత్రి సచివాలయం, వైద్య, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం శాఖా గ్రంధాలయం లో బుధవారం విద్యార్థి, విద్యార్థులకు పుస్తక పఠనం, స్టోరీ టెల్లింగ్ తో పాటు ఆటలు పోటీలు నిర్వహించడం జరిగింది.మన గ్రంధాలయం లో పోటీ పరీక్షలు ఉపయోగపడిన రకరకాల పుస్తకాలు సిద్దంగా ఉన్నాయి, వాటిని నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని పిల్లలు ప్రతి రోజు గ్రంధాలయం కు రావాలని కోరడమైనది అని స్థానిక గ్రంధాలయ అధికారి సి. హెచ్ కృష్ణ మూర్తి తెలిపారు.

సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : డివైఎఫ్ఐ

విశాలాంధ్ర-దత్తిరాజేరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ నాగలక్ష్మి కి వినతిపత్రం అందజేశారు. గడసాం, చినకాద మార్గమధ్యలో ఉన్న కొండ అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని గతంలో 'స్పందన'లో అందజేసిన దానిపై సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఈ విషయంపై తమరు కఠిన చర్యలు తీసుకొని అక్రమ తవ్వకాలు నిలిపివేయాలని కోరుతున్నామన్నారు. అలాగే గజపతినగరం మరియు పారలి గ్రామాల మధ్య బైపాస్ రోడ్డు మంజూరు అయ్యి 4 సంవత్సరాలు కాలం ఐనా ఇప్పటివరకు కనీసం 50 శాతం కూడా రోడ్డు పనులు జరగలేదని ఇంత ఆలస్యంగా జరుగుతున్న రోడ్డు పనులు మార్గాలలో ఎటువంటి హెచ్చరిక బోర్డులు పెట్టలేదని దీనివలన గతంలో రోడ్లపై ప్రయాణించిన వారు యాక్సిడెంట్లకు గురవుతున్నారని ఈ విషయంపై చర్యలు తీసుకుని రోడ్డు పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వినతులను త్వరితగతిన పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమం లో ఆర్ డి ఓ, రెవిన్యూ అధికారులు ఎన్ తాతి నాయుడు, భాను, రామునాయుడు పాల్గొన్నారు.

అభివృద్ధిపథంలో ఆంధ్రప్రదేశ్

అభివృద్ధికి విశాఖ గ్రోత్ ఇంజన్
మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, సి.రాఘవాచారి రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. తన 46 ఏళ్ల వృత్తి జీవితంలో ఇంతటి అభివృద్ధి, సంక్షేమాన్ని ఎన్నడూ చూడలేదని చెప్పారు. విజయనగరం జిల్లాలో బుధవారం ఆయన పర్యటించారు. రామ నారాయణం, పైడితల్లి అమ్మవారి ఆలయం, రామతీర్థం శ్రీసీతా రామస్వామి ఆలయాలను ఆయన సందర్శించారు. పైడితల్లి అమ్మవారి ఆలయం వద్ద మీడియాతో మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా, పోర్టులు, వివిధ రకాల ప్రాజెక్టుల రూపంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఛైర్మన్ అన్నారు. ఒక జర్నలిస్టుగా ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులను విశ్లేషిస్తున్నట్లు పేర్కొన్నారు. రామా యపట్నం పోర్టు పనులు చురుగ్గా జరుగుతున్నాయని, విజయ నగరంలో ప్రభుత్వ వైద్య కళాశాల, శ్రీకాకుళం జిల్లాలో మూలపేట పోర్టు, విశాఖలో ఇన్ఫోసిస్ కేంద్రం లాంటివాటిని ఉదహరించారు. అభివృద్ధికి విశాఖ కేంద్రంగా ఉత్తరాంధ్ర ముఖచిత్రం మారుతోందని అన్నారు. ఎప్పటికైనా హైదరాబాద్‌కు ధీటుగా విశాఖ అభివృద్ధి చెందుతుందని చెప్పారు. గతంలో ఉత్తరాంధ్ర నుంచి వలసలు ఎక్కువగా ఉండేవని, ఉపాధి అవకాశాలు పెరగడంతో ప్రస్తుతం బాగా తగ్గాయని తెలి పారు. అభివృద్ధికి విశాఖ పట్నం గ్రోత్ ఇంజన్‌గా మారిందని అభివర్ణించారు. విశాఖ పట్నం ఇప్పటికే ఎంతో అందమైన నగరమని, దానిని మరింత అందంగా, అభివృద్ధికి కేంద్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో సుమారు రూ.2.5 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు రాబోతున్నాయని ఇటీవలే ఒక పత్రికలో ప్రత్యేక కథనం వచ్చిందని, అది వాస్తవమేనని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి తన పలుకుబడిని, పరిచయాలను ఉపయోగించి రాష్ట్రానికి లక్షల కోట్ల విలువైన పలు పరిశ్రమలు, ప్రాజెక్టులను తెస్తున్నారని చెప్పారు. త్వరలో రామాయపట్నం వద్ద రూ.40వేల కోట్ల విలువైన పరిశ్రమ ఏర్పాటు కానుందన్నారు. తాను రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ, అభి వృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పరిశీలిస్తున్నానని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష మరో అద్భుత కార్యక్రమమని ప్రశంసించారు. ఈ శిబిరాల ద్వారా 14 రకాల పరీక్షలను నిర్వ హించి, సుమారు 105 రకాల మందులను ఉచితంగా అందిస్తు న్నారని చెప్పారు. మీడియా అకాడమీ పరంగా జర్నలిస్టుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామని, దీనిలో భాగంగా ప్రతీ శనివారం ఆన్‌లైన్లో క్లాసులు నిర్వహిస్తున్నామని, వివిధ రకాల పుస్తకాలను ప్రచురిస్తున్నామని ఛైర్మన్ శ్రీనివాసరావు వివరించారు. పర్యటనలో ఓఎస్‌డి శ్రీనివాస్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

చింతలవలసలో జగనన్న ఆరోగ్య సురక్ష

ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు

విశాలాంధ్ర-డెంకాడ:ఆరోగ్యమే మహా భాగ్యం అదే ప్రభుత్వ విధానం అని డెంకాడ మండల ఎంపీపీ అధ్యక్షుడు వాసుదేవరావు వైస్ ఎంపీపీ పిన్నిటి తమ్మి నాయుడు అన్నారు బుధవారం మండలంలోని చింతలవలస గ్రామంలో ఎంపీడీవో డిడి స్వరూపారని ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొని పరీక్షల నిర్వహించి సంబంధిత వ్యాధులకు సంబంధించిన ఉచిత మందులను పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో ఎంపీడీవో డిడి స్వరూప రాణి వైద్యాధికారి పావని వివిధ వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

13వ వార్డు హెచ్పి పెట్రోల్ బంకు పై చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర-బొబ్బిలి : మున్సిపల్ 13వ వార్డ్ కొత్త ఎరుకుల వీధి యందు హెచ్‌పి పెట్రోల్ బంకు నుండి పెట్రోల్ తెలుపు రంగులో ఉంటుందని మున్సిపల్ మాజీ కౌన్సిల్ సభ్యులు గొర్లి అంకులు పెట్రోల్ బంకు సిబ్బందిని అడగ్గా సక్రంగా సమాధానం చెప్పడం లేదని తాసిల్దార్ సివిల్ సప్లై అధికారులు పెట్రోల్ బంకును పరిశీలన చేసి బంకులో అమ్మకాలు చేస్తున్న పెట్రోలు కల్తీ ఉంటే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఆటో & మోటార్ వాహన డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వామనమూర్తి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఆటో అండ్ మోటార్ వాహన డ్రైవర్లకు ప్రభుత్వం పిఎఫ్ ఈ ఎస్ ఐ పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఆర్డీవో అనిత కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వామన మూర్తి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో అండ్ మోటార్ వాహన డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పెనాల్టీలు పెంచే జీవో నెంబర్ 21 , 31రద్దు చేసి డ్రైవర్లకు జీవన ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో దశల వారి ఆందోళన చేపడతావని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రమాదాల నివారణ పేరుతో 8 94 గజిటెడ్నోటిఫికేషన్ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 21, 31 తెచ్చి ఆటో మోటార్ కార్మికులపై వేలాది రూపాయలు జరిమానాలు విధిస్తోందని మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ఇంజన్ ఆయిల్ వాహన విడిభాగాల ధరలను జీఎస్టీ పరిధిలోకి తెచ్చి సెక్స్ వ్యాట్ పన్ను రద్దు చేయాలని లేని పక్షంలో ప్రజాగ్రహానికి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు టాటా మ్యాజిక్ ఓనర్ కమ్ డ్రైవర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు ఎన్ రంగరాజు ,ఎస్ ఎస్ రెడ్డిలు మాట్లాడుతూ టాటా మ్యాజిక్ వ్యానులు కు భారీగా పెంచిన రోడ్ టాక్స్ థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ 30 శాతానికి తగ్గించి ,ఆటో అండ్ మోటార్ రంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వాహనదారుల పైఉన్న పాత పోలీస్ ఈ చలనాలు రద్దుచేసి డ్రైవర్లకు జీవన ఉపాధి కల్పించాలి భారీగా పెంచిన డీజిల్ ,పెట్రోలు వంట గ్యాస్ , నిత్యవసర వస్తువులు , కాయగూరలు విద్యుత్ చార్జీలు 30 శాతానికి తగ్గించి డ్రైవర్లకు జీవన ఉపాధి కల్పించాలి , టాటా మ్యాజిక్ ప్యాసింజర్ వ్యానులకు లేబర్ టాక్స్ వెంటనే రద్దు చేయాలన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డీజిల్ ధరలపై వేసినవ్యాట్ రోడ్డు సర్వీస్ సెస్ పన్నులు టోల్ పంజా ఫీజులువెంటనే రద్దు చేయాలి ఇంజన్ఆయిల్, డీజిల్ పెట్రోల్ ధరను జీఎస్టీ పరిధిలోకి తేవాలన్నారు ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి బిఅశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని నగరంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఆటో అండ్ మోటార్ వాహనాలకు పార్కింగ్ స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రమాదంలో మరణించిన డ్రైవర్ కు 10 లక్షల రూపాయలు, అనారోగ్యంతో మరణిస్తే 5 లక్షల రూపాయలు అమలు చేయాలన్నారు డ్రైవర్లు మెకానికులు కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జరుపుతున్న పోరాటాలకు డ్రైవర్లు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి వాసు, రామకృష్ణ ,ఈశ్వరరావు , తిరుపతిరావు , యు రాజు తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరంలో అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలి

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం రైల్వేస్టేషన్ అధునీకరణ జరుగుతున్న నేపధ్యంలో అన్ని ఎక్స్‌ప్రెస్ రైలు ఆపాలని బుధవారం గజపతినగరం రైల్వే స్టేషన్ మాస్టర్ మూర్తి ద్వారా డిఆర్ఎం కు రిప్రజెంటేషన్ బిజెపి గజపతినగరం నియోజకవర్గ కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఈశ్వరరావు అందజేశారు రైల్వేకు ఆదాయం పెరగడంతో పాటు ప్రజలకు ఆర్థికంగా ఖర్చులు తగ్గుతాయి అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ కార్యకర్తలు శ్రీనివాసరావు లక్ష్మణరావు బాలాజీ త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి మధ్యాభిషేకం

- వేపాడలో నిరసన -అధిక సంఖ్యలో హాజరైనటీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-వేపాడ: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, నియోజకవర్గ యువనేత గొంప క్రిష్ణ సారథ్యంలో మంగళవారం రాత్రి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి మధ్యాభిషేకం నిర్వహించారు. నియోజకవర్గ టీడీపీ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, బానాది ఎంపీటీసీ సభ్యురాలు గొంప తులసి, ఆతవ టీడీపీ నేత సిరికి రమణ తదితరుల నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా మధ్యనిషేధం పాటిస్తానని చెప్పి ప్రజలను మోసం చేయడమే కాకుండా చీఫ్ బ్రాండులను అమ్మడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తున్నారని టీడీపీ నేతలు ఆరోపించారు. జగన్ అరాచక పాలన వల్ల సమాజంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతింటున్నాయన్నారు. వేపాడ వల్లంపూడి గ్రామాల్లో జరిగిన ర్యాలీలో టీడీపీ నేతలు లగుడు రవికుమార్, ఇప్పాక త్రివేణి, జుతాడ రామసత్యం, మాదిబోయిన మంగరాజు,బల్లంకి మాజీ సర్పంచ్ గొర్లె నాగరాజు, ఎర్రాప్రగడ సూర్యం, తాడి క్రిష్ణ, చప్ప దేముదు, గొంప రామకృష్ణ, బానాది మాజీ సర్పంచ్ గొంప మంగమ్మ, కండివల్లి రమేష్,వేపాడ, జామి, కొత్తవలస మండలాలకు చెందిన టీడీపీ శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్ల మండలం సీతారామునిపేటలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని చెప్పారు. ఈ శిబిరాలలో ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులు అందజేస్తారని చెప్పారు. ప్రతి పేదవారి ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములు నాయుడు, వైసిపి మండల అధ్యక్షులు చనమల్లు వెంకటరమణ, టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీతం కళాశాలలో డా. రెడ్డీస్ ప్రాంగణ నియామకాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టర్ రెడ్డీస్ వారిచే ప్రాంగణ నియామకాలు చేపట్టారు. ఈ నియామకాలకు విజయనగరం, విశాఖ, శ్రీకాకుళం జిల్లా లో బి.ఎస్.సి, డిప్లొమా చదివిన విద్యార్థులు హాజరు అయ్యారు. వీరికి స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించి అందులో ఉత్తీర్ణులైన వారికీ ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపికచేసుకున్నారు. ఇందులో సుమారు 800 మంది హాజరు అవ్వగా అందులో 220 మంది ని తీసుకున్నట్టు తెలియజేసారు. ఈ ఎంపిక ప్రక్రియకు లీడ్ ఎంప్లాయ్ రిలేషన్స్ అధిపతి డి.లక్ష్మి దీపక్ మరియు మేనేజర్ ఎల్ &డి లక్ష్మిదుర్గ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ డాక్టర్ రెడ్డీస్ సంస్థ వారు చాలా మంది కి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని ఈ సంవత్సరంలో ఇది మూడోసారి ప్రాంగణ నియామకాల ద్వారా ఎంపికచేసుకున్నారని తెలియజేసారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామ మూర్తి మాట్లాడుతూ డాక్టర్ రెడ్డీస్ సంస్థ గ్రామీణ విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారిని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ నియామకాలు సీతం కళాశాల ప్లేసిమెంట్ ఆఫీసర్స్ %ఒ% చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మరియు ఎన్ సి సి విభాగం పర్యవేక్షణలో జరిగింది .

ముసాయిదాలోని అభ్యంతరాలను తెలియజేయండి

కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఓటరు జాబితా ముసాయిదా ప్రచురణ ఈ నెల 27న జరగనుందని, వాటిలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఓటర్ల పునశ్చరణ అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవిఎం గొడాములో బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబరు 27న ఓటర్ల జాబితా ముసాయిదా వస్తుందని, అందులో తొలగింపులు, చేర్పులు వంటి అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలన్నారు. ఫారం 7, 8 ద్వారా వాటిని సరిచేసుకునే అవకాశం ఉందని, ముసాయిదాలోని క్లైములు, అభ్యంతరాలను అక్టోబర్ 27 నుండి డిసెంబరు 9 వరకు స్వీకరించడం జరుగు తుందన్నారు. డిసెంబరు 26 నాటికి వాటిని పరిష్కరించడం జరుగుతుందని, 2024 జనవరి 5న తుది జాబితా ప్రచురణ సిద్ధం అవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకట రావు, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి ఆర్. ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి జి. గిరిధరరావు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి వి. రాఘవేంద్ర రావు, వై.ఎస్.అర్. సి.పి పార్టీ ప్రతినిధి సిహెచ్. సంతోష్ కుమార్, జనసేన పార్టీ ప్రతినిధి పైల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు మీడియా అకాడమీ ఛైర్మన్ రాక

లయన్స్ క్లబ్‌లో అభివృద్ధిపథంలో ఆంధ్రప్రదేశ్ పై సెమినార్

విశాలాంధ్ర-పార్వతీపురం : రాష్ట్ర సి.రాఘవాచారి మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు గురువారం జిల్లాకు వస్తున్నారని, స్థానిక లయన్స్ క్లబ్ లోఉదయం 10గంటలకు "అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్" శీర్షికన రాష్ట్ర సి రాఘవాచారి మీడియా అకాడమీ మరియు ఐఆర్పిడబ్ల్యుఏ స్వచ్ఛందసంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న సదస్సులో పాల్గొంటారని డిపిఆర్ఓ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లాలోని 4 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, వివిధశాఖల అధికారులు, ప్రతినిధులు పాల్గొంటారు. సదస్సనంతరం బయలుదేరి అరకు వెళతారని ప్రకటనలో తెలిపారు.

గిరిజనులకు సాగుభూమి పట్టాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మండలంలోని పెద్దమరికి పంచాయతీ, శివన్న దొరవలస గిరిజన గ్రామ పరిధిలో గిరిజన సాగు చేస్తున్న భూములు ఇంతవరకు పట్టాలు ఇవ్వలని సిపిఐ ఎంఎల్ జిల్లా పార్టీ అధ్యక్షులు పి సంగం కోరారు. బుధవారం స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు కు తహసిల్దారు శివన్నారాయణకు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని జీవో పాస్ చేశారని అలాగే అన్నిచోట్ల రీసర్వే జరుగుతుందని ఇప్పటివరకు గిరిజనులకు ఎటువంటి పట్టాలు ఇవ్వలేదు నేటికీ నాలుగు సంవత్సరాలు నుంచి మండల తాసిల్దార్ ను కలిసినా ప్రయోజనం లేదన్నారు. నియోజకవర్గం శాసనసభ్యులు అలజంగి జోగారావుని కలిసి సమస్య చెప్పడంతో ఆయన గిరిజనుల పట్ల సానుకూలంగా స్పందించారని ఎమ్మార్వో కు ఫోన్ చేసి చెప్పడం జరిగిందన్నారు. కానీ ఎమ్మార్వో ఇప్పటివరకు ఎటువంటి పట్టాలు గిరిజనులకు అందజేయలేదని ఇప్పటికైనా ఎమ్మార్వో గిరిజనుల పట్ల సానుకూలంగా స్పందించి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెల్లికి చిన్నారావు, కొండ గొర్రె శశిరేఖ, వద్రకు ప్రమీల, నిమ్మక సూరన్న ,గరుగుబిల్లి భారతి ,తదితరులు పాల్గొన్నారు.

జోగమ్మపేట జేఏఎస్‌లో 530 మందికి వైద్య సేవలు

ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర-సీతానగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభంచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష రోగుల పాలిటవరమని ఎమ్మెల్యే అలజింగి జోగారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టరు ఎం.జగన్నాథరావులు తెలిపారు.బుధవారంనాడు మండలంలోని జోగంపేట గ్రామసచివాలయంలో జగనన్న అరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు సందర్శన చేశారు. శిబిరంవద్ద ఏర్పాటు చేసిన కౌంటర్ల ద్వారా అందజేస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. మూడు గ్రామ పంచాయతీలకు చెందిన 530మందికి పైగా రోగులకు వైద్యసేవలు అందించామని వైద్యులు తెలిపారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జెఏఎస్ హెల్త్ క్యాంప్ లకు రెండువారాల ముందుగానే వైద్య వైద్యశిబిరంలో సీతానగరం, పెదంకలం పి హెచ్ సి వైద్యులు,శిరీష,ఉషారాణి రాధాకాంత్,ప్రభుతేజా, స్పెషలిస్టు వైద్యులు పవన్ కుమార్, విద్యాసాగర్, జగదీష్ లు తనిఖీలు నిర్వహించి మందులు అందజేశారు. కొంతమందిని రిఫర్ కూడా చేశారు. 104 సిబ్బంది ప్రసాద్, ఈశ్వర రావులు కూడా పాల్గొని సేవలు అందించారు. అంగన్వాడీ సిబ్బంది పౌష్టికాహారం స్టాల్ ఏర్పాటు చేయగా ఐసీడీఎస్ పిఓ సుగుణ, సూపర్‌వైజర్ పూర్ణిమలు పాల్గొని దీనివల్ల కలిగే ఉపయోగాలు వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు, జడ్పీటీసీ మామిడి బాబ్జి, మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, తహశీల్దార్ ఎన్వీరమణ, ఈఓపిఆర్డీ వర్మ, ఎంఈఓ వెంకటరమణ,సిహెచ్ఓ ఎన్వీరమణ, హెచ్ వి భవానీ, హెచ్ఎస్ శర్మ, సర్పంచులు కల్యంపూడి సింహాచలం, చింతల లక్ష్మణరావు, మరడాన గౌరునాయుడు, జోగమ్మపేట సచివాలయం సిబ్బంది శ్రీనివాసరావు, కిరణ్ కుమార్, పైడిరాజు,శ్రీనివాసరావు, శ్రీకాంత్, రాజేంద్ర, చందన, కరుణశ్రీ, భాను ప్రసాద్, శిరీష,చైతన్య, రాకేష్ కుమార్,లావణ్య, పవన్, ఉమాదేవితో పాటు వివిధ సచివాలయాలసిబ్బంది, వైద్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు, వాలంటీర్లు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శిబిరంవద్ద ఏర్పాటు చేసిన నమోదు స్టాల్, మందుల స్టాళ్లు, హెల్ప్ డెస్క్, అంగన్వాడి స్టాళ్లు తదితర ఏర్పాట్లను అంతా పరిశీలించారు. పోటా పోటీగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను,ఏర్పాట్లను,మధ్యాహ్న భోజన ఏర్పాట్లు చేయడం గమనార్హం. వైద్యులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉదయం నుండి సాయంత్రం వరకు రోగులను చూస్తున్నారు. సచివాలయం పరిదిలో రిజిస్ట్రేషన్ చేయడంలో వైద్య సిబ్బంది,వాలంటీర్లు పోటీపడి నమోదు చేస్తూ వారిని వైద్య శిబిరాల వద్దకు తీసుకొని రావడం గమనార్హం.

గ్రామాల్లో వైభవంగా దసరా నవరాత్రి ఉత్సవాలు

హోరెత్తిస్తున్న భవానీ స్వాముల భజనలు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని పలు గ్రామాల్లో దసరా నవరాత్రులు ఆదివారం నుండి ప్రారంభంకాగా,సోమవారం గాయత్రీ దేవీ అలంకరణలోదేవీకు పూజలు నిర్వహించారు. దేవీ నవరాత్రులు సంధర్భంగా భవానీమాలలు పెద్దఎత్తున ధరించి పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతోభజనలతో హోరెత్తిస్తున్నారు. సీతానగరం, చిన బోగిలి, బుద్దిపేట, జోగమ్మపేట, మరిపివలస, చిన్నారాయుడు పేట, తామరఖండి, గాదెలవలస తదితరగ్రామాల్లో దేవీ నవరాత్రులను భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. అన్నిగ్రామాల్లో మోటార్ యూనియన్ నాయకులు భవానీ మాలలు ధరించి ఉదయం, రాత్రి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. దసరా నవరాత్రులలో దేవీమాతను తొమ్మిదిరోజులు తొమ్మిది అలంకరణలనుచేసి పూజలు నిర్వహించడం జరుగుతుందని అర్చకులు, భవానీలు తెలిపారు. ఈనెల 23వరకు ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. మొదటి రోజు,(శీబాల త్రిపుర సుందరిదేవి అలంకరణలో, రెండోరోజు శ్రీగాయత్రీదేవి అలంకరణలో, మూడోరోజు శ్రీఅన్నపూర్ణ దేవీ అలంకరణలో, బుదవారం శ్రీమహాలక్ష్మీ దేవీ అలంకరణలో పూజలు నిర్వహించారు. గురువారంనాడు శ్రీమహాచండీదేవీ అలంకరణలో పూజలు నిర్వహిస్తామన్నారు. దేవీనవరాత్రుల సందర్భంగా నిర్వహించే పూజలలో భక్తులుపెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేస్తున్నారని అర్చకులు మైలారభట్ల ప్రసాదరావుశర్మ,శాస్త్రి, సురేష్ భవానీలు తెలిపారు.మహిళలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలలో పాల్గొంటున్నారని అర్చకులు తెలిపారు. సీతానగరం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ప్రక్కన, జోగమ్మ పేటలో సుబ్బమ్మ పేరంటాలు గుడికుదగ్గరలో, మరిపివలసలో శ్రీసత్యసాయి బాబా ఆలయంలో, చినబోగిలలో దుర్గాగుడి లో, తామరఖండీలో గుడిలోని దేవీనవరాత్రులను కమిటీ సభ్యులు ఆద్వర్యంలో నిర్వహిస్తున్నారు. విద్యుత్ అలంకరణలో దేవీ నవరాత్రులు భక్తి శ్రద్ధలతో చేస్తున్నారు.

ఓఎఫ్ సి కేబుల్ నిర్మాణానికి అటవీ అనుమతులు

మంజూరు : కలెక్టర్

విశాలాంధ్ర,-పార్వతీపురం:జిల్లాలో మొబైల్ టవర్ల ఓఎఫ్ సి కేబుళ్లు వేయుటకు అటవీ అనుమతులు మంజూరు చేస్తూ జిల్లా స్థాయి కమిటి నిర్ణయం తీసుకుంది. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుదవారం సమావేశం జరిగింది. పాచిపెంట మండలం తోటవలస నుండి మోతుమూరు వరకు ఓ.ఎఫ్.సి కేబుళ్ళ వేయుటకు 0.66 హెక్టార్ ల స్థలం ఇవ్వడం జరగింది. పాలకొండ, భామిని, సీతంపేట, వీరఘట్టం మండలము లలో ఉన్న 55 మంది కి ఆర్.ఓ.ఎఫ్ ఆర్ పట్టలకు గాను 61.34 ఎకరాల స్థలంకు అటవీ అనుమతులు ఇవ్వడం జరగింది. ఇందులో పాలకొండ మండలంలో 8 క్లైమ్ లకు గాను 11.14 ఎకరాలకు, భామిని మండలంలో 11 క్లైమ్ లకు గాను 11.57 ఎకరాలకు, సీతంపేట మండలంలో 25 క్లైమ్ లకు గాను 27.17 ఎకరాలకు, వీరఘట్టం మండలంలో 11 క్లైమ్ లకు గాను 11.46 ఎకరాలకు ఆర్. ఓ. ఎఫ్.ఆర్ అనుమతులు మంజూరు చేశారు. రెవిన్యూ, అటవీ , గిరిజన సంక్షేమ శాఖలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి, మంజూరు చేయుటకు సిఫారసులు చేసింది. ప్రభుత్వం ఇచ్చిన సూచనలను అనుగుణంగా, గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి, సామాజిక మార్పుకు, వైద్య అత్యవసర పరిస్థితులు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని అధిక ప్రాముఖ్యత దృష్ట్యా వీటిని మంజూరు చేసినట్లు కమిటీ తీర్మానించింది. ఈకమిటీ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణుచరణ్, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు,జిల్లా అటవీ అధికారి జిఏపి. ప్రసూన, పార్వతీపురం ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి ఏ.మురళీధర్, గుమ్మ లక్ష్మీపురం జిల్లా ప్రాదేశిక సభ్యులు ఎం.రాధిక, జియో ప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యాధినిరోధక టీకాలతో ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ



విశాలాంధ్ర-బెలగాం: వ్యాధినిరోధక టీకాలతో పిల్లలకు పలు ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ కలుగుతుందని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు అన్నారు. సీతానగరం మండలం నిడగల్లు, చిన్నారాయుడు పేట గ్రామాల్లో టీకా కార్యక్రమాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. టీకా కార్డులు, ఆర్సిహెచ్ రిజిస్టరు పరిశీలించి పిల్లలకు, గర్భిణీ లకు సకాలంలో టీకాలు వేస్తున్నారా పరిశీలించారు. నిర్ణీత గడువు తేదీలను ఎమ్సిపి కార్డులో నమోదు చేసి తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా వేస్తున్న ప్రతీ టీకా ఆవశ్యకతను వారికి వివరించాలన్నారు. టీకా కేంద్రంలో వ్యాక్సిన్, అత్యవసర మందుల కిట్, హబ్ కట్టర్ పరిశీలించారు. హబ్ కట్టర్ వినియోగించు విధానాన్ని పరీక్షించారు. డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ పుట్టినప్పటి నుండి ఐదెళ్ళ లోపు పిల్లల వరకు ఆయా వయసు బట్టి వ్యాధినిరోధక టీకాలు షెడ్యూలు ప్రకారం వేయాలని తద్వారా పలు ప్రాణాంతక వ్యాదులైన క్షయ, హెపటైటిస్, పోలియో, న్యూమోనియా, కోరింత దగ్గు, కంఠసర్పి, దనుర్వాతం, తట్టు, రుబెళ్ళ, అతిసార వ్యాధి, దృష్టి సంబంధిత సమస్యలు రాకుండా రక్షణ కలుగుతుందని అన్నారు. టీకా వివరాలు ఎప్పటికపుడు యూవిన్, ఆర్సిహెచ్ పోర్టల్స్‌లో ఆన్లైన్ నమోదుచేయాలని సిబ్బందిని ఆదేశించారు. అందువల్ల టీకాల నిర్వహణ పూర్తిస్థాయిలో జరిగినదీ, లేనిదే పర్యవేక్షణ సులభమవు తుందని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది జె.గౌరి, జి.ధరణి, జె. గౌరీశ్వరమ్మ, అంగన్వాడీ సిబ్బంది ఆర్. సులోచన, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించటమే ప్రభుత్వ ధ్యేయం

కొర్లంలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-మెరకముడిదాం: అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిం చటమే ప్రభుత్వ ధ్యేయం అని మండల వైసీపీ కోట్ల వెంకటరావు, తాడ్డి వేణు గోపాలరావు, బి నరేషకుమార్ లు అన్నారు. బుధవారం కొర్లం పంచాయతీ లో అధికారులు తో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ను మండల వై సీపీ నాయకులు నిర్వహించారు. ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ, ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలు ను అడిగి తెలుసుకున్నారు. అర్హులై ఉండి పథకాలు అందని వారికి తక్షణమే అందే విదంగా చర్యలు చేపట్టాలని అధికారులును ఆదేశించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ అర్హత ప్రతీ ఒక్కరికి పార్టీలుకు, కులాలుకు అతీతంగా పథకాలు అందించే ఘనత ముఖ్యమంత్రి జగమోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు.లంచాలుకు తావు లేకుండా పథకాలు అందించటం జరుగుతుందన్నారు. రైతులు, మహిళలు, పేదలు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టే ఘనత వై సీపీ ప్రభుత్వం ది అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చే ప్రతీ హామీని ముఖ్యమంత్రి అమలు చేయటం జరిందన్నారు.ఈ కార్యక్రమం లో ఎం పి డి ఓ రత్నం, తహసీల్దార్ విజయ్ భాస్కర్, వ్యవసాయ అధికారి శ్రావణ్ తేజ, హౌసింగ్ ఏఇ వెంకటరమణ, ఉపాధి హామీ పథకం ఏపిఓ పెదప్పల నాయుడు, వైసీపీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

శృంగవరపుకోట గ్రంధాలయంలో చదవడం మాకిష్టం



విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపు కోట శాఖా గ్రంధాలయంలో దసరా సెలవులు సందర్భంగా 'చదవడం-మాకిష్టం' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. లైబ్రేరియన్ డి.శ్రీధర్ విద్యార్థులచే కథలు చదవడం, చెప్పడం జరిగింది. అనంతరం విద్యార్థులు క్యారం బోర్డ్, చదరంగం, ఇతర ఆటలు ఆడుతూ ఉల్లాసంగా.. ఉత్సాహంగా గడిపారు. విద్యతోనే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, అందరూ క్రమశిక్షణ, సమయపాలనతో విద్యాభ్యాసం కొనసాగించాలని లైబ్రేరియన్ శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

వరిచేలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలో వర్షధారపై ఆధారపడిన వరిపంటలను, అక్క డక్కడ నీటిఎద్దడికి గురై వాడిపోయిన వరి చేలను జిల్లా వ్యవసాయ అధికారి ఆర్.శ్రీనివాస్, రైతు శిక్షణకేంద్రం ఏడిఏ శారద, శాస్త్రవేత్త సౌజన్య, వ్యవసాయ అధికారి అవినాష్ లు బుధవారం సందర్శన చేశారు.మండలంలోని కోటసీతారాంపురం గ్రామంలో క్షేత్రస్థాయిలో వరిచేలుని పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ మన్యంజిల్లాలో వర్షపాతం సెప్టెంబర్ నెలవరకుబాగుందని దానివలన పంటలు అనుకూలంగా ఎటువంటి నీటిఏద్దడి లేకుండా, ఎటువంటి పురుగులతెగులు లేకుండా ఉన్నాయన్నారు.కాని అక్టోబర్ నెలలో వర్షపాతం ఆశాజానకంగాలేదు నేటికీ 124 మీ.మీ వర్షపాతం పడాల్సివుండగా కేవలం 36 మీ.మీ మాత్రమే పడినందున వర్షధారపండిన వరిపంటలు జిల్లాలో కొన్ని మండలాల్లో నీటి ఏద్దడికు గురువుతున్నాయన్నారు. కావున వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు కలిసి పంటలని పరిశీలించి తగు నివేదికను కలెక్టర్ కు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

దుర్గాదేవి అమ్మవారికి కరెన్సీ నోట్లతో అలంకరణ

ఎస్ కోట గురునాయుడు భవాని పీఠంలో పూజలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణం, గౌరీనగర్‌లో ఉన్న గురునాయుడు భవాని పీఠంలో దుర్గాదేవి అమ్మవారికి కరెన్సీ నోట్లతో ప్రత్యేక అలంకరణ చేశారు. దసరా నవరాత్రులు పురస్కరించుకొని నాలుగో రోజైన బుధవారం అమ్మవారికి శ్రీమహాలక్ష్మి అలంకరణ చేశారు. అనంతరం భవాని మాలదారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దసరా సందర్భంగా తమ పీఠంలో అమ్మవారికి దసరా నవరాత్రులు నిర్వహిస్తున్నట్లు గురునాయుడు భవాని తెలిపారు.

రామస్వామిని దర్శించుకున్న కొమ్మినేని

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ప్రముఖ పుణ్య క్షేత్రం రామతీర్థంలో రామస్వామిని సి రాఘవాచారి రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు పూర్ణకుంభంతో కొమ్మినేనికి స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా వైదిగ సిబ్బంది ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందించారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

విశాలాంధ్ర-రామభద్రపురం : ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైకాపా నాయకులు గృహ సారథులు, కన్వీనర్లు, వార్డు వాలంటీర్లు అప్రమత్తంగా ఉండాలని విజయనగరం పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వైయస్సార్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు లక్ష్మణరావు ఆధ్వర్యంలో మండల స్థాయి విస్తృత సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఎంపీ మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని కోరారు. ప్రతి ఇంటికి అందేటట్టు చూడాలని నాయకులను గృహసారథులను కన్వీనర్లను గ్రామ వాలంటీర్లను ఆదేశించారు. పథకం ఎవరికి రాకపోయినా వాలంటీర్దే బాధ్యతని హెచ్చరించారు. ప్రభుత్వము మరోసారి అధికారంలోకి రావాలంటే అందరూ కూడా రేయింబవల్లు పార్టీకి కష్టపడి పని చేయాలని సూచించారు. ఎమ్మెల్యే వెంకట చిన్నప్ప నాయుడు మాట్లాడుతూ పథకాలు ఇంకా ఎవరికైనా చేరకపోతే అలాంటి వారిని గుర్తించి వారికి అందేటటువంటి చూడాలని కోరారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని అన్నారు. మరోసారి ప్రజలు నన్ను ఆదరించేటట్టు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అప్పికొండ సరస్వతి, వైస్ ఎంపీపీ బెల్లన ప్రసాదు బూత్ కన్వీనర్ ఏకనాథ్ పలురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు జగనన్న ఆరోగ్య సురక్షతో ఎంతో మేలు

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో అన్నివర్గాలకు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఎంతో మేలు జరుగుతోందని జెడ్‌పిటిసి గొర్లె సరయు అన్నారు. బుధవారం మండలంలోని భీమసింగిలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి యొక్క ఆరోగ్య నివేదికను తయారు చేయడమే కాకుండా రోగుల చికిత్సకు అవసరమైన చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి తగిన చికిత్స అందజేస్తారన్నారు. తీవ్ర మైన వ్యాధులకు కార్పోరేట్ స్థాయిలో వైద్యం చేయించడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుం దన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జొన్నాడ వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఇటువంటి పథకాల ద్వారా ప్రజలకు జగన్ మోహనరెడ్డి మరింత దగ్గరయ్యారన్నారు. దేశం లోని ఏరాష్ట్రంలోనూ ఇటువంటి పథకాలను అమలుచేయలేదన్నారు. కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్, డీసీసీబీ డైరెక్టర్ పాండ్రంకి సంజీవి, సచివాలయ కన్వీనర్ మజ్జి హరికృష్ణ, మాజీ ఎంపిటిపి ఎస్. అప్పల రాజు, డిప్యూటీ తహశీల్దార్ సునీత, ఎంఇవో గంగరాజుతో పాటు అలమండ, జామి పిహెచ్‌సి వైద్యులు డా. కెవిఎస్. పద్మావతి, డా. వనజలు పాల్గొన్నారు.

శిక్షణలో ప్రతిభ కనబర్చిన పోలీసు డాగ్ హ్యాండ్లర్ జగదీష్

జిల్లా ఎస్పీ ఎం.దీపిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసుశాఖ ఇంటిలిజెన్సు సెక్యూరిటీ విభాగం ఆధర్యంలో మంగళగిరి సి.టి.సి. శిక్షణ కేంద్రంలో తొమ్మిది మాసాల శిక్షణలో జిల్లాకు కేటాయించిన ట్రాకింగ్ డాగ్ "లవ్ లీ" స్పేర్ హ్యాండ్లర్ బి. జగదీష్ ఉత్తమప్రతిభ కనబర్చి, రాష్ట్ర హోంశాఖ మంత్రివర్యుల చేతుల మీదుగా బహుమతిని పొందినట్లుగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన పోలీసు డాగ్స్ మరియు వాటి హ్యాండ్లర్లు మంగళగిరి సి.టి.సి. శిక్షణ కేంద్రంలో 9 మాసాల శిక్షణను ఇటీవల పూర్తి చేసుకొన్నారు. అనంతరం, జిల్లాకు కేటాయించిన ట్రాకింగ్ డాగ్ "లవ్ లీ" మరియు డాగ్స్ హ్యాండ్లర్స్ శిక్షణ ముగించుకొని జిల్లా కేంద్రంకు చేరుకొని, జిల్లా ఎస్పీ ఎం. దీపికను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం. దీపిక తొమ్మిది మాసాల శిక్షణ తీరును, లవ్ లీ ఆరోగ్యం, శిక్షణ నైపుణ్యం ను అడిగి తెలుసుకున్నారు. 9మాసాల శిక్షణలో జిల్లాకు చెందిన డాగ్ హ్యాండ్లర్ బి. జగదీష్ "స్పేర్ హ్యాండ్లర్" విభాగంలో విశేష ప్రతిభ కనబర్చి, ట్రోఫీని రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత చేతుల మీదుగా ట్రోఫీ ని అందుకున్నారన్నారు. ప్రతిభ కనబర్చిన డాగ్ హ్యాండ్లర్స్ బి. జగదీష్ మరియు జె. కిషోర్ కుమార్ లను జిల్లా ఎస్పీ ఎం. దీపిక అభినందించి, రివార్డును అందజేసారు. డాగ్ 'లవ్ లీ' ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, క్రమానుగుణం వైద్య పరీక్షలు నిర్వహించాలని డాగ్ హ్యాండ్లర్స్కు జిల్లా ఎస్పీ ఎం. దీపిక సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టరు ఎన్. గోపాల నాయుడు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి అందుతున్న పథకాలతో సంతృప్తి

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని 3వ డివిజన్ ఫూల్ బాగ్ వాడ వీధి పార్క్ నుండి ప్రారంభమైన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బుక్లెట్లను స్థానికులకు అందజేస్తూ అర్హత ఉండి పథకాలు పొందలేని వారి వివరాలను తెలియజేయాలని కోరారు. అలాగే స్థానిక సమస్యలను వివరించాలని అడిగారు. చిన్నచిన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అక్కడున్న అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక వైసిపి నాయకులు వజ్రపు శ్రీనివాసరావు, మెండా రమణారావు మాట్లాడుతూ తమ డివిజన్లో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరిస్తుంటే వారిలో ఆనందం వ్యక్తమవుతుందన్నారు. ప్రతి ఇంటికి అందుతున్న పథకాలతో సంతృప్తి వ్యక్తం చేస్తూ రానున్న ఎన్నికల్లో మరల ఇటువంటి నాయకత్వమే పాలనాపగ్గాలు చేపడితే మంచిదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. స్థానిక సమస్యల పైన తక్షణమే స్పందించి అధికారులకు ఆదేశించడం శుభసూచికమన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, ఫ్లోర్‌లీడర్ ఎస్‌వివి రాజేష్, సహాయ కమిషనర్ ప్రసాదరావు, 2వ డివిజన్ కార్పొరేటర్ బండారు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : రాష్ట్రంలో వైద్యరంగంలో విప్లవాత్మక సంస్కరణలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. ఎస్.కోట మండలం, వీరనారాయణం గ్రామ సచివాలయం పరిధిలో బుధవారం ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, వైస్ ఎం.పి.పి సుధారాజు దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు రక్షణ కవచం లాంటిదని అన్నారు. గ్రామ స్థాయిలో ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి సీఎం జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమం ప్రజలకు ఆరోగ్యం బాగయ్యేంత వరకు చేయి పట్టి నడిపించే అద్భుతమైన కార్యక్రమమని కొనియాడారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా చేయని సాహసం మన ముఖ్యమంత్రి చేసారని, ఎందుకంటే ఇది పెద్ద ఖర్చుతో కూడుకున్న కార్యక్రమమన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటిలో ప్రతి కుటుంబానికి క్యాంపులు పెట్టడం కష్టమైన పని, కానీ జగనన్న ప్రవేశ పెట్టిన వాలంటీర్ వ్యవస్థతో ఆశ వర్కర్స్, వైద్య సిబ్బంది తో ఏడు రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారని, వీటి కోసం ఒకొక్కరికి 2,500 రూపాయల వరకు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా స్పెషలిస్ట్ డాక్టర్స్ ను పిలిపించి వైద్యం చేయిస్తున్నారని అన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా హాస్పిటల్లో ఉచితంగా ఆపరేషన్లు చేయించిన అనంతరం కూలి నాలి చేసుకోలేని పేదలకు ఆసరా ద్వారా ఆర్థికంగా కూడా సహాయం చేస్తున్నారని వివరించారు. కార్పొరేట్ హాస్పిటల్ లో ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్యం కూడా చేసుకోవచ్చని వివరించారు. 104 కాల్ సెంటర్ కు ఫోన్ చేసి కూడా సహాయాన్ని తీసుకోవచ్చని సూచించారు. కంటి వెలుగు ద్వారా ఆపరేషన్స్ నిర్వహించి కంటి అద్దాలు ఇస్తున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఫామిలీ డాక్టర్ కార్యక్రమం కూడా అమలుచేస్తున్నట్లు చెప్పారు. మహాళల ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి మహిళలు అందరూ పౌష్టికాహారం తీసుకోవాలని, చిన్న జబ్బులకు కూడా వెంటనే వైద్యం చేసుకోవాలని కోరారు. ఐ.సి.డి.ఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంపూర్ణ పౌష్టికాహార స్టాలును ఎమ్మెల్సీ రఘురాజు పరిశీలించారు. అనంతరం వైద్యులకు, వైద్య సిబ్బందికి పలు సూచనలు జారీచేసారు. కార్యక్రమంలో ఎస్.కోట ఎంపిపి సండి సోమేశ్వరరావు, జెడ్పీటిసి ఎమ్.వెంకటలక్ష్మి, స్థానిక సర్పంచ్ ఎమ్.సరోజిని, ఎం.పి.టి.సి బోజంకి వెంకటలక్ష్మి, వైస్ సర్పంచ్ పురుషోత్తమనాయుడు, ఎస్.కోట సర్పంచ్ జి.సంతోషి కుమారి, వీరనారాయణం మాజీ ఎం.పి.టి.సి, జిల్లా పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోజంకి గోవింద, వశి మాజీ సర్పంచ్ కె.వెంకటరావు, పోతనాపల్లి మాజీ సర్పంచ్ పోతయ్య, నాయకులు సతీష్, జె.వి.ఎస్ ప్రసాద్, రమేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషుబాబు, తహశీల్దార్ శ్రీనివాసరావు, వైద్యాధికారులు, పంచాయితీ కార్యదర్శులు, రెవిన్యూ, సచివాలయ సిబ్బంది, ఐ.సి.డి.ఎస్ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జెఎఎస్ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు ఒక రోల్ మోడల్ గా నిలిచాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట మండలం, వీరనారాయణం సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే..జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో పాల్గొన్న ప్రతి ఒక్కర్నీ ఆత్మీయంగా పలకరించారు. అందుబాటులో ఉన్న బిపి, షుగర్, మలేరియా, డెంగ్యూ వంయి పలు రకాల రక్త పరీక్షలు చేసుకోమని విన్నవించారు. పేదల బడుగుల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకం రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష అని వ్యాఖ్యానించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించటం ద్వారా ప్రజల ఆయుఃప్రమాణాలు పెంచటం ద్వారా రాష్ట్రంలో సుమారు కోటి యాభై లక్షల వెనకబడిన కుటుంబాలకు ఆరోగ్యపరమైన భరోసా కల్పించామని, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలు ఒక్క ఆంధ్రప్రదేశ్లో మాత్రమే అమలవుతున్నాయని.. ఈ ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని, అభివృద్ధి వైపు వడివడిగా అడుగులు వేస్తూ రాష్ట్ర ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి వ్యాఖ్యానించారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో వీరనారాయణం అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ని ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా సరఫరా చేసిన పౌష్టికాహారాన్ని తీసుకుని తమ ఆరోగ్యంతో పాటు పిల్లలు ఆరోగ్యం కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్.కోట జడ్పిటిసి తూర్పాటి వరలక్ష్మి, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, జెసిఎస్ మండల ఇన్చార్జ్ వాకాడ సతీష్, వీరనారాయణం సర్పంచ్ ముమ్ములూరి సరోజిని, ముములూరి సోంబాబు బోజంకి గోవింద, రామస్వామిపేట సర్పంచ్ వడ్లమాని శర్మ, వైస్ సర్పంచ్ పురుషోత్తమ నాయుడు, వెంకటరమణపేట సర్పంచ్ మంచిన శివకోటి, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్యంతోనే ఆర్థిక స్వావలంబన

జడ్పీటీసీ సభ్యులు అప్పారావు

విశాలాంధ్ర-వేపాడ: ఆరోగ్యంతోనే ఆర్థిక స్వావలంబన చేకూరుతుందన్న లక్ష్యంతో సీఎం జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రూపొందించారని జడ్పీటీసీ సభ్యులు ఎస్. అప్పారావు అన్నారు. మండలంలోని వల్లంపూడి గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరాన్ని ఆయన పరిశీలించారు.అలాగే ఐసీడియస్ సూపెర్వైజర్ కామేశ్వరి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్ ను కూడా ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ సాధారణంగా వ్యాధులు ముదిరిపోయి ప్రమాద స్థాయికి చేరుకున్న తర్వాతే మనం మేల్కొని ఆస్పత్రులకు పరుగులు పెడతామని అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోవడం ఆర్థికంగా నష్టపోవడం కూడా జరిగిపోతుందన్నారు. అందుకే సీఎం జగన్ ఎంతో దూరదృష్టితో ఖరీదైన కార్పొరేట్ వైద్యాన్ని మన ఇంటి వద్దకే తీసుకువచ్చి ఉచితంగా అందజేస్తున్న మనసున్న మారాజు మన సీఎం అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకొని నిపుణులైన వైద్యుల వద్ద పరీక్షలు జరిపించుకొని చికిత్సలు అందుకోవాలన్నారు. ఇంతటి గొప్ప మనసు గల సీఎం జగన్ ను వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అందరూ ఓట్లేసి మరోసారి గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ లు రుద్ర అంజలీదేవి, రుద్ర వెంకటరావు దంపతులు, ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నిరుజోగి వెంకటరావు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఈర్లె సన్యాసి నాయుడు, చినగుడి పాల సర్పంచ్ బోజం కి రాము నాయుడు, శానాపతి ఈశ్వర రావు, అడపా హరీష్, తహసీల్దార్ ప్రసన్నకుమార్, ఎంపీడీఓ పట్నాయక్, ఎంఈఓ బాల భాస్కరరావు, గొర్లె రాంబాబు, తాడి రాంబాబు మాస్టర్, వీఆర్వో బాల భాస్కరరావు,పంచాయతీ కార్యదర్శి పి వెంకటరమణ, వైద్యసిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

39, 42 డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల శంకుస్థాపనలు



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని 39, 42 డివిజన్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. బుధవారం 39 వ డివిజన్ లోని బొబ్బాదిపేట, గౌతమి నగర్లలో 9 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయగా, 42వ డివిజన్ దండుమారమ్మ ఆలయం ప్రాంతంలో 23 లక్షల రూపాయలతో నాలుగు చోట్ల నిర్మించిన రహదారులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జోనలించార్జ్ డాక్టర్ వి ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దాలన్న ధ్యేయంతో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. కార్పొరేషన్ స్థాయికి తగ్గట్టుగా నగరం రూపుదిద్దు కోవాలన్న ఆలోచనతో నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తున్నారన్నారు. దీని వల్లనే అనేక కాలనీలలో, వీధులలో సౌకర్యాలు మెరుగు పడ్డాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. స్థానిక కార్పొరేటర్ పిన్నింటి కళావతి మాట్లాడుతూ తమ డివిజన్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, శాసనసభ్యులుగా కోలగట్ల వీరభద్ర స్వామిని ప్రజలు మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, వైసిపి నాయకులు పిన్నింటి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సమాజానికి తోచిన సాయం చేయాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి సమాజానికి తోచిన సాయం చేయాలని చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరిసహస్ర అన్నారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి సికెఎం ప్రభుత్వ జూనియర్ కళశాలలో బుధవారం విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థు నులకు చిన్న శ్రీను సోల్జర్స్ తరుపున ఉచితంగా సైకిళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బద్దుకొండ ప్రదీప్ హాజరయ్యారు. ఈ వారు మాట్లాడుతూ చిన్న శ్రీను సోల్జర్స్ తరుపున సేవా కార్యక్రమంలో పాల్గొవడం ఆనందంగా ఉందని చెప్పారు. మహిళలకు అన్ని రంగాలలో వైసిపి ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు చెప్పారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత శిబిరం ద్వారా 400 మందికి వైద్య సేవలు అందించాం

గీతం కళాశాల అధ్యక్షులు ఎం.శ్రీభరత్

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఉచిత వైద్య శిబిరం ద్వారా 400మందికి వైద్య సేవలు అందించామని గీతం కళాశాల అధ్యక్షులు ఎం.శ్రీభరత్ వెల్లడించారు. ఎస్.కోట పట్టణంలోని ఆకుల డిపో వద్ద మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అధ్యక్షతన ఎం.శ్రీభరత్ పర్యవేక్షణలో ఎన్టీఆర్ సేవాసమితి ట్రస్టు, ఎం.వి.వి.ఎస్.మూర్తి ట్రస్టు సంయుక్తంగా బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విశాఖపట్నంలో ప్రముఖ గీతం దంత వైద్య కళాశాల, జిమ్ సర్ ఆసుపత్రి వైద్యులు రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా గీతం అధ్యక్షులు ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత నాలుగేళ్లలో రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి సరైన సమయంలో మెరుగైన వైద్యం అందించడంలో వైకాపా ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రజలకు ముఖ్యమంత్రి ఏవో మాయమాటలు చెప్పి నమ్మించే ప్రయత్నం చేస్తున్నారే తప్ప, ప్రజలకు మెరుగైన వైద్యం అందించటం లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గ్రామాల్లో జగన్న సురక్ష యోజన పథకం ద్వారా విలేజ్ క్లినిక్ పెట్టారు. కానీ వాటిలో అందుబాటులో ఏ ఒక్క డాక్టర్ లేకుండా కేవలం బీఎస్సీ నర్సింగ్, ఏఎన్ఎం, వాలెంటరీ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించడం ఎంత వరకు ప్రజల ఆరోగ్యానికి మంచిదో ఒక్కసారి ప్రజలందరూ గమనించి, ఆలోచించు కోవాలని కోరారు. రాష్ట్రంలోని విద్య, వైద్యం నకు పెద్దపీట వేస్తామని, యువత భవిష్యత్తు తోను, ప్రజల ఆరోగ్యము తోను ముఖ్యమంత్రి ఆటలు ఆడుకోవడం సరికాదని ఎద్దేవాచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజలకు మేలు చేసే తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మీద రాజకీయ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని సూచించారు. ప్రధానంగా 30 రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. అవసరమైన రోగులను గీతం బస్సుల్లో విశాఖపట్నం తరలించి పెద్ద చికిత్సలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, శృంగవరపుకోట నియోజకవర్గంలో ఉన్న రాష్ట్ర స్థాయి నుండి గ్రామ బూత్ స్థాయి వరకూ వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

సీతంలో భవిష్య 2.0 ఇంటర్నషిప్ ప్రోగ్రాం



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో బి.బి.ఏ, ఎం. కామ్, ఎం.బి.ఎ చదివే విద్యార్థులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రిలయన్స్ రిటైల్స్ స్టోర్స్ ప్రాజెక్టు లీడ్ ముబీనా షేక్ ఇంటర్న్షిప్ ప్రోగ్రాం భవిష్య 2.0 గురించి వివరించారు. భవిష్య 2.0 ద్వారా విద్యార్థులు నూతన వ్యాపారాలు ప్రారంభించడానికి రిటైల్ రంగంలో పనిచేయటానికి కావలసిన నైపుణ్యం పెంపొందించుకోవటానికి శిక్షణ అందిస్తామని తెలియజేశారు. విద్యార్థులు చదువుకుంటూ ఇంటర్న్షిప్ ద్వారా డబ్బులు సంపాదించుకోవచ్చు అని నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చని తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వి.రామమూర్తి విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోడానికి ఇది ఒక మంచి అవకాశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ హెచ్.ఓ.డి డాక్టర్ ఎన్.వరూధిని ,అధ్యాపకులు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

కుందర తిరువాడలో ఏనుగుల గుంపు



విశాలాంధ్ర-కురుపాం: ఏడు ఏనుగులు గుంపు జియ్యమ్మవలస మండలం కుందర తిరువాడ సమీ పంలో ఉన్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. అలాగే ఒంటరి ఏనుగు హరి కొమరాడ మండలం కొట్టు సమీపంలో ఉన్నట్లు సమాచారం.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాల్సిన బాధ్యత అధికారుదే...

మండల త్రైమాసిక సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే

సమావేశంలో మండల సమైక్య సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే అప్పల నరసయ్య

విశాలాంధ్ర-గంట్యాడ : మండల కేంద్రమైన గంట్యాడలో మండలప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు పీరు బండి హైమా వతి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. పై సమావేశమునకు ముఖ్య అతిథిగా గజపతినగరం శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య హాజరైనారు. శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించవలసిన బాధ్యత అధికారులదని ఏ రకమైన అలసత్వం ప్రదర్శించకూడదని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా మండల సమాఖ్యకిజాతీయస్థాయి ఉత్తమ ఎస్ హెచ్ జి ఫెడరేషన్ అవార్డు పొందిన ఓబి సభ్యులను ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య దుస్సాలవాలతోసత్కరించారు.మరియు ప్రధాన బాధ్యులు ఏపి ఎం వి శ్రీనివాసరావు హాజరైనారు. సమస్యలు అజెండాను ఒక్కొక్క అంశంలో సమీక్షించడం జరిగినది సుమారుగా అధికారులు అందరూ సమగ్ర సమాచారంతో హాజరై సాకల్యంగా చదివి వినిపించి తీసుకున్న చర్యలను వివరించారు. విద్యుత్ వ్యవస్థకు సంబంధించి ఏఇ ప్రసన్నకుమార్ తన శాఖ గురించి మాట్లాడుతున్నప్పుడు శిఖర గ్రామమైన డీకే పర్తి గ్రామానికి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పనిచేయటం లేదని మరియు రాత్రి వేళల్లో విద్యుత్ దీపాలు సరిగా వెలగక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఒక సర్పంచ్ వాపోయారు మరియు పనితీరు సమస్యలపై స్పందన సత్వర చర్యలు గైకొనుటంలో తరచుగా విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్కీ డాం గ్రామానికి చెందిన పిఎసిఎస్ అధ్యక్షులు లచ్చిరెడ్డి కృష్ణ గ్రామ సమస్యను వివరిస్తూ ఏఈ గారు విద్యుత్ స్తంభాలు వేయవలెనని పలుమార్లు విన్నవించునను నేటి వరకు పట్టించుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల ప్రాజెక్ట్ అధికారిని బాల్యవివాహాలు జరగకుండా చూడాలని బాల్యవివాహాలు జరిపితే శిక్షార్హులు అవుతారని అన్నారు. తాసిల్దార్ నీల కంఠేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం భూ సర్వే ఎనిమిది గ్రామాలలో చురుకుగా జరుగుతుందని తెలియజేశారు మరియు జరిగిన భూ సర్వేలో ఏ రకమైన లోపాలు ఉన్నచో తమ అభ్యంతరాలను సమావేశంలో తెలియజేసిన పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశానికి జడ్పిటిసి సభ్యులు వర్రి నరసింహమూర్తిజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పీరు బండి జైహింద్ కుమార్ ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు వైస్ ఎంపీపీ కిలపర్తి వెంకటలక్ష్మి మరియు ఎంపీడీవో భవాని తదితరు సభ్యులు హాజరైనారు.

ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువ : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రజలకు ఆరోగ్య సేవలను మరింత చేరువ చేసేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించి అమలు చేస్తుందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని కమ్మ వీధి ప్రాంతంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన ప్రతి శిబిరాన్ని పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. శిబిరానికి విచ్చేసిన ప్రజలతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత సరళతరమైన ఆరోగ్య సేవలు అందుతున్నాయన్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ కూడా చేస్తున్నట్లు చెప్పారు. గ్రామ స్వరాజ్య స్థాపనే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటి కే తీసుకొస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా ఆరోగ్య సేవలను కూడా విస్తృత పరిచేందుకు ప్రజల వద్దకే ఆరోగ్య సేవల కార్యక్రమాలను తీసుకొచ్చినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని అవసరమైన వైద్య సేవలు పొందాలని సూచించారు.స్థానిక కార్పొరేటర్ గుజ్జల నారాయణరావు మాట్లాడుతూ నగరంలో ఇప్పటివరకు ఏడు చోట్ల జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు జరిగాయని ఎనిమిదవ శిబిరం తమ డివిజన్లో జరుగుతోందని చెప్పారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి వైద్య సేవలను పొందుతున్నారన్నారు. ఉచిత మందుల పంపిణీ మాత్రమే కాకుండా అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు కూడా జరిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఎంతో ఉపయోగంగా ఉండే ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందుతున్నాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ప్రసాద్ రావు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి రూ. లక్ష విరాళం

విశాలాంధ్ర - దత్తిరాజేరు : మండలంలో పరిధిలో గల బలబద్ర రాజపురంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామాలయ నిర్మాణానికి పోరలి మాజీ సర్పంచ్,టిడిపి నాయకులు మిత్తిరెడ్డి ఈశ్వర రావు బుధవారం లక్ష రూపాయలు విరాళం గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ గతంలో గ్రామ పెద్దలు కలిసి మాట్లాడడం జరిగిందని గ్రామాభివృద్ధికి తన వంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాల రాజపురం మాజీ సర్పంచ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అన్నమరాజుపేటలో బాబుతో నేను

విశాలాంధ్ర - జామి : మండలంలోని అన్నమరాజుపేట గ్రామం లో బుధవారం రాత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుని నిరసిస్తూ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రజలును చైతన్యం చేసి బాబు తో నేను మద్దతు ప్రకటించారు. 9261292612 మిస్డ్ కాల్ చేసి మద్దతు తెలియ జేయడం జరిగింది. అలాగే కర పత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎన్నింటి మంగమ్మ, మండల టీడీపీ నేత ఎన్నింటి అప్పలరాజు, తెలుగు యువత నేత ఎన్నింటి వినోద్, సీనియర్ కార్యకర్తలు ఎన్నింటి అప్పారావు, కంటుభక్త సూరిబాబు, కంటుభక్త వాసుబాబు, జగరపు అనిల్, అలమండ గౌరి రాజు, ముప్వ దేశాన్న, నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

20న జగనన్నకి చెబుదాం

ఎంపీడీవో శివరామప్ప

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న కు చెబుదాం కార్యక్రమం ఈనెల20న నిర్వహించ నున్నట్లు ఎంపీడీవో వివి శివరామప్ప తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ హాజరు కానున్నారని తెలిపారు ప్రజలు నుంచి పిరియ్యాదులు స్వీకరణ కార్యక్రమం కురుపాం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఉదయం 10.00 గం నిర్వహించబడును కావున సదరు విషయం తెలియచేయడమైనది ఎంపీడీఓ కురుపాం.

అప్పుల బాధలు తాళలేక వ్యక్తి ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర - బెలగాం : అప్పుల బాధలు వడ్డీలు తాళలేక కుటుంబ భారం మోయలేక వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బలిజిపేట మండలం అంపావిల్లి గ్రామానికి చెందిన దవరసింగి దాలయ్య గ్రామంలో రేషన్ డీలర్ గా చేస్తున్నాడు. తన భార్య ఇద్దరు పిల్లలు తల్లిదండ్రులు పెద్దమ్మ అందరూ తనపై ఆధారపడి బ్రతుకుతున్నారు. వారిని పెంచుకోవడానికి తరచూ అప్పులు చేయడం వాటికి వడ్డీలు కట్టలేక అప్పుల బాధలు పడలేక మనస్తాపం చెంది చనిపోవాలనే ఉద్దేశంతో కూరగాయల తోటకి వాడిన పురుగుల మందు గింజలను మద్యంలో కలుపుకొని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. విషయాన్ని తన బావమరిది యమ్మల నవీన్ కు ఫోన్ చేసి చెప్పడంతో అతను వెంటనే బలిజిపేట పిహెచ్సికి తీసుకొని వెళ్ళగా అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలను నమోదు చేసినట్లు తెలిపారు.

ఈ రాష్ట్రంలో రాజ్యాంగం అమలులో ఉందా

అశోక్ గజపతిరాజు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఈ రాష్ట్రంలో రాజ్యాంగం అమలులో ఉందా అని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రశ్నించారు. బుధవారం సాయంత్రం కోట జంక్షన్ వద్ద గణపతి నీడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో " నీ కోసం దీక్షబూని సాగుతాం చంద్రన్నా" పేరిట జరిగిన కార్యక్రమంలో అశోక్ గజపతి పాల్గొని గాంధీ బొమ్మకు, ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రశ్నిస్తే ఎవరినైనా జైల్లో పెడుతున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తోందని అన్నారు. గణపతినీడి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని సుదీర్ఘకాలంపాటు అభివృద్ధి పథంలో నడిపించి జాతీయ స్థాయిలో గొప్ప ముఖ్యమంత్రిగా గుర్తింపు పొందిన టిడిపి అధినేత చంద్రబాబును నలభై రోజులుగా జైలులో పెట్టడం అమానుషమని అన్నారు. దేశరాష్ట్రపతి,ప్రధానమంత్రి ఎన్నికల్లో కీలక భూమిక పోషించిన గొప్ప వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కిమిడి నాగార్జున, ఐవిపి రాజులు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని అన్నారు. ఈ రాష్ట్రంలో అభివృద్ధి పరిపాలన జరగడం లేదని, రాష్ట్రం అధోగతి పాల్పోయిందని, మంత్రులు, ఎమ్మెల్యేలు చంద్రబాబును, తెలుగుదేశం పార్టీని విమర్శించడమే పనిగాపెట్టు కున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా న్యాయవిభాగం అధ్యక్షులు ఉపాధ్యాయుల రవిశంకర్, కర్రోతు నరసింగరావు, కొర్నాన రాజ్యలక్ష్మి, పద్మ, కిలాన పార్వతి, పత్తిగిల్లి సూర్యకుమారి, సిహెచ్ సుహాసిని, గొలగాని సురేంద్ర, మాడుగుల భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న శాశ్వత భూ హక్కు రక్ష రైతులు సద్విని చేసుకోవాలి

విశాలాంధ్ర - బొబ్బిలి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మక ప్రవేశపెట్టిన జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం ను సంబంధిత రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ డోల రాజేశ్వరరావు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో భాగంగా మండలము గోపాలరాయుడు పేట రెవెన్యూ గ్రామ పరిధిలో జరుగుతున్నటువంటి గ్రౌండ్ ట్రూతింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దారు డోల మాట్లాడుతూ సర్వే టీములు ప్రభుత్వ భూములను రికార్డుల ప్రాప్తికై స్పష్టంగా కచ్చితంగా కొలతలు తీసుకొని భూ రికార్డులను తయారు చేయాలని ఆదేశించారు . సర్వే టీములు తప్పకుండా రైతుల సమక్షంలోనే వారి వారి పొలాలను కొలతలు తీసుకోవాలని మరియు అప్ప గించిన పనిని ప్రభుత్వ నిబంధన మేరకు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతీ రైతు కూడ తమ పొలాలు దగ్గరకు సర్వే టీమ్ వచ్చినప్పుడు వారి యొక్క ఆధార్ నెంబర్ మరియు మొబైల్ నెంబర్ తీసుకువచ్చి సర్వే టీమ్‌కు అందచేసి సహకరించవలసిందిగా రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, గ్రామ పెద్దలు స్థానిక రైతులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులు సమస్యలు పరిష్కరించాలని ధర్నా

విశాలాంధ్ర - బెలగాం : మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్లను, సెక్యూరిటీ గార్డులను, సూపర్వైజర్లను పస్తులతో వెట్టి చాకిరి చేయిస్తున్న మానవత్వం లేని కాంట్రాక్టర్లు, కనీసం ప్రభుత్వ పాలకులు పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమని పార్వతీపురం జిల్లా ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మధ్యాహ్నం పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఆవరణలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో యూనియన్ జిల్లా సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై పారిశుద్ధ్యం, సెక్యూరిటి సూపర్వైజర్ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రులలో ఉన్న రోగులకు ఇబ్బంది కలగకుండా, ప్రాణాలు లెక్కచేయకుండా ఆసుపత్రులను శుభ్రం చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్లు, దగ్గరుండి ప్రతి పనిని పరిశీలిస్తున్న సూపర్వైజర్లు, ఆసుపత్రిని కంటికి రెప్పలా కాపాడుతున్న సెక్యూరిటీ గార్డులకి టివిటి గ్రూప్, స్కాట్ లేండ్ గ్రూప్ కాంట్రాక్టర్లిద్దరూ గత 3నెలలుగా జీతాలు చెల్లించకుండ పస్తులు పెట్టి వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం వర్కర్ల జీవితాలను దళారీ వ్యవస్థ చేతుల్లో పెట్టేసారని, జీతాలు ఇవ్వనప్పుడల్లా రోడ్డెక్కి ధర్నాలు చేస్తేనే జీతాలు వేస్తారు లేకుంటే వారిని పండుగల్లో కూడా పస్తులు ఉంచుతారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం జారీ చేసిన 549 జీవో ప్రకారం కాంట్రాక్ట్ వర్కర్స్ కి 16వేలు, సెక్యూరిటీ గార్డులకి జిఓ నెం. 43 ప్రకారం 12,433/- జీతాలు ప్రకటించిన ప్రభుత్వం వర్కర్ల జీతభత్యాల విషయం తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లాకు చెందిన టివిటి గ్రూప్ అనే కాంట్రాక్టరుకి, భీమవరంలో ఉన్న స్కాట్ ల్యాండ్ గ్రూప్ కాంట్రాక్టరుకి అప్పగించడం అంటే దళారీ వ్యవస్థను ఎంతలా పోషిస్తున్నారో తేటతెల్లమౌతోందని, జీతాలు చెల్లించి, ప్రభుత్వం ఇచ్చిన జీఓల ప్రకారం కాంట్రాక్టర్ల చేత జీతాలు ఇప్పించి వర్కర్ల సమస్యలు సామరస్యంగా పరిష్కారం చేయలేని పక్షంలో రానున్న రోజుల్లో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

అందరి సహకారంతో కళాశాల అభివృద్ధి

విశాలాంధ్ర - గజపతినగరం : అందరి సహకారంతో కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని గజపతినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రావాడ సత్యనారాయణ అన్నారు. బుధవారం ప్రభుత్వ జీవో ప్రకారం సత్యనారాయణ శాశ్వత ప్రిన్సిపాల్ గా నియమించి నందుకు అధ్యాపకులు అధ్యాపకేత్ర సిబ్బంది ఘనంగా సత్కరించారు విద్యార్థిల సంఖ్య పెంచడంతోపాటు కళాశాల వినతలు మెరుగుపరచడానికి ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

వల్లంపూడిలో సురక్ష స్పందన భేష్

వైద్యసిబ్బందికి ప్రశంసలు అందజేసిన ఎంపీపీ

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని వల్లంపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం భేషుగ్గా జరిగింది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన సుమారు 452మంది రోగులు వైద్య పరీక్షలు జరిపించుకొని ఉచితంగా మందులు అందుకున్నారు. ఈ వైద్యశిభిరంలో నిపుణులైన డాక్టర్లు పాల్గొని పరీక్షలు జరిపి చికిత్సలు అందజేసారు. గ్రామ సర్పంచ్ రుద్ర అంజలీదేవి, జడ్పీటీసీ ఎస్ అప్పారావు సహాయ సహకారాలతో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు మాట్లాడుతూ ఈ వైద్యశిభిరంలో 452మంది రోగులు హాజరుకావడం అభినంద నీయమని సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యం నెరవేరిందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని తలంచిన సీఎం జగన్ ఋణం మనం తీర్చుకోవాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించు కొని రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందామన్నారు.

నెహ్రు యువకేంద్రం ఆధ్వర్యంలో నా మట్టి - నా దేశం

విశాలాంధ్ర - చీపురుపల్లి : ఈ రోజు చీపురుపల్లి లో శ్రీను వాసలి జూనియర్ కాలేజీలో నెహ్రు యువ కేంద్రం ఆధ్వర్యంలోలి నిర్వహించిన నా మట్టి- నా దేశం (మేరీ మాటి మేరా దేశ్) అవగాహన లిసదస్సు మరియు ర్యాలీలో పాల్గొన్నలి లివిజయనగరం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యాక్షులు బెల్లాన వంశీకృష్ణ గారులి లివిజయనగరం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనువాస నాయుడు గారులి లిచీపురుపల్లి సర్పంచ్ మంగళగిరి సుధారాణి గారు ఎంపీటీసీ ముల్లు పైడిరాజు, రెడ్డి జగదీష్, శ్రీనివాసలి లిజూనియర్ కాలేజీ యాజమాన్యం మూర్తి గారు,ప్రసాద్ గారు నెహ్రు యువ కేంద్రం ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారులి

ఐదు బోరుబావుల తవ్వకానికి ఎంపీపీ భూమిపూజ

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని చామలాపల్లి గ్రామ సర్పంచ్ కోలా సతీష్ కృషి మేరకు ఐదు బోరుబావులు మంజూరుకాగా బుధవారం ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు భూమిపూజ చేసారు. ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు ఎంపీపీ నిధులతో రెండు బోరుబావులు మంజూరు చేయగా గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో మూడు బోరు బావుల తవ్వకానికి భూమిపూజ చేసారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ బోరుబావులను మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే గడప గడప నిధులను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మంజూరు చేసారన్నారు. సర్పంచ్ కోలా సతీష్ కృషి మేరకు వీటిని మంజూరు చేయడం జరిగిందన్నారు. ఒకే సారి ఐదుబోరుబావుల మంజూరుకు కృషి చేసిన సర్పంచ్ సతీష్ ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, వైసీపీ నాయకులు చామంతుల గంగాధర్, దుల్ల అప్పన్న, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, వెంకటరమణ, బాల కృష్ణ, శ్రీను, ఎస్ సూర్యనారాయణ, గ్రామీణ నీటి సరఫరా విభాగం డిఈఈ పైడిరాజు ఏఈ దేవి, పంచాయతీ కార్యదర్శి భారతి పాల్గొన్నారు

అమరజీవి పొట్టి శ్రీరాములు గొప్ప సంఘ సంస్కర్త

ఉపసభాపతి కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఆంధ్రరాష్ట్ర ఆవిర్భావం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన గొప్ప దార్శనికుడు, సంఘ సంస్కర్త అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. బుధవారం అమరజీవి పొట్టి శ్రీరాములు స్టిక్కర్లు విడుదల చేశారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి మరియు అమరజీవి జిల్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు లక్షల స్టిక్కెర్లు విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆలవెల్లి శేఖర్, కార్యదర్శి సముద్రాల నాగరాజు, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బి.పి.ఎస్.రామయ్య, ఏ.వి.కృష్ణారావు, పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో జనసేన పార్టీని గెలిపిస్తాం

విశాలాంధ్ర - గజపతినగరం : జిల్లాలో జనసేన పార్టీ ని గెలిపిస్తామని మాజీ మంత్రి జనసేన నాయకురాలు పడాల అరుణ అన్నారు బుధవారం సాయంత్రం తన స్వగృహం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అధినేత పవన్ కళ్యాణ్ ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా అందర్నీ సమన్వయంతో కలుపుకొని పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గు రానా అయ్యలు ఆదాడ మోహన రావు మునకాల జగన్నాథ రావు పడాల శరత్చంద్ర మరియు వీర మహిళలు పాల్గొన్నారు.

గంట్యాడ మండల త్రైమాసిక సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - గంట్యాడ : మండల కేంద్రమైన గంట్యాడలో మండలప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు పీరు బండి హైమావతి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశము జరిగినది పై సమావేశమునకు ముఖ్య అతిథిగా గజపతినగరం శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య హాజరైనారు. శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించవలసిన బాధ్యత అధికారులదని ఏ రకమైన అలసత్వం ప్రదర్శించకూడదని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా మండల సమాఖ్యకిజాతీయస్థాయి ఉత్తమ ఎస్ హెచ్ జి ఫెడరేషన్ అవార్డు పొందిన ఓబి సభ్యులను ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య దుస్సాలువాలతోసత్కరించారు.మరియు ప్రధాన బాధ్యులు ఏపి ఎం వి శ్రీనివాసరావు హాజరైనారు. సమస్యలు అజెండాను ఒక్కొక్క అంశంలో సమీక్షించడం జరిగినది సుమారుగా అధికారులు

అందరూ సమగ్ర సమాచారంతో హాజరై సాకలవారీగా చదివి వినిపించి తీసుకున్న చర్యలను వివరించారు. విద్యుత్ వ్యవస్థకు సంబంధించి ఏఇ ప్రసన్నకుమార్ తన శాఖ గురించి మాట్లాడుతున్నప్పుడు శిఖర గ్రామమైన డీకే పర్తి గ్రామానికి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పనిచేయటం లేదని మరియు రాత్రి వేళల్లో విద్యుత్ దీపాలు సరిగా వెలగక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఒక సర్పంచ్ వాపోయారు మరియు పనితీరు సమస్యలపై స్పందన సత్వర చర్యలు గైకొనుటంలో తరచుగా విఫలమవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్కీ దాం గ్రామానికి చెందిన పిఎసిఎస్ అధ్యక్షులు లచ్చిరెడ్డి కృష్ణ గ్రామ సమస్యను వివరిస్తూ ఏఈ గారు విద్యుత్ స్తంభాలు వేయవలెనని పలుమార్లు విన్నవించునను నేటి వరకు పట్టించుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల ప్రాజెక్ట్ అధికారిని బాల్యవివాహాలు జరగకుండా చూడాలని బాల్యవివాహాలు జరిపితే శిక్షార్హులు అవుతారని అన్నారు. తాసిల్దార్ నీలకంఠేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం భూ సర్వే ఎనిమిది గ్రామాలలో చురుకుగా జరుగుతుందని తెలియజేశారు మరియు జరిగిన భూ సర్వేలో ఏ రకమైన లోపాలు ఉన్నచో తమ అభ్యంతరాలను సమావేశంలో తెలియజేసిన పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశానికి జడ్పిటిసి సభ్యులు వర్రి నరసింహమూర్తిజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పీరు బండి జైహింద్ కుమార్ ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు వైస్ ఎంపీపీ కిలపర్తి వెంకటలక్ష్మి మరియు ఎంపీడీవో భవాని తదితరు సభ్యులు హాజరైనారు.

ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు దృష్టి పెట్టాలి : ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు

విశాలాంధ్ర - వేపాడ : రైతులు ప్రకృతి వ్యవసాయవైపుదృష్టి మరల్చాలని ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు సూచించారు. మండలంలోని వల్లంపూడి గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ రుద్ర వెంకటరావు నేతృత్వంలో కాషాయాల తయారీపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణం వేసవి కంటే దారుణంగా ఉందని రైతులు నీరు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో రసాయనిక ఎరువులు గాని పురుగు మందులు గాని వాడినట్లయితే పంట వేడిని తట్టుకోలేక తొందరగా చెడిపోవడం జరుగుతుందన్నారు. అలా కాకుండా రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా అందిస్తున్న ప్రకృతి వ్యవసాయ ఇన్పుట్ కషాయాలను ద్రావణాలను పిచికారి చేసినట్లయితే పంట నీటి ఎద్దడిలను తట్టుకొని కొంతకాలం బ్రతకగలుగు తుందన్నారు.. రైతులు అధిక పెట్టుబడులు పెట్టే కంటే ప్రకృతి వ్యవసాయంతో పెట్టుబడులు తగ్గించుకొని వ్యవసాయం చేసి ఆరోగ్యకరమైన పంట ప్రపంచానికి అందజేయాలని ఆయన రైతులకు పిలుపునిచ్చారు రైతులందరూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చెప్పినటువంటి మెళుకువలు, విధానాలు పాటించడం వలన అధిక దిగుబడిలను ప్రస్తుత వాతావరణం వల్ల వచ్చే నష్టాల నుండి రైతులు తప్పించుకోవచ్చని ఆయన రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలోమండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నిరుజోగి వెంకటరావు, చినగుడిపాల సర్పంచ్ బోజంకి రామునాయుడు, యం ఏ రామలక్ష్మి, ఐసిఆర్‌పిలు మరియు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

పల్లె పల్లెకు జనసేన

విశాలాంధ్ర - దత్తిరాజేరు : మండలంలో గల పాచలవలస గ్రామంలో బుధవారం జనసేన మండల పార్టీ అధ్యక్షులు చప్ప అప్పారావు ఆధ్వర్యంలో పల్లెపల్లెకు జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి గజపతినగరం నియోజకవర్గం జనసేన పార్టీ పిఎసి సభ్యురాలు పడాల అరుణ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ . జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ అదేశాలు మేరకు జనసేన పార్టీ సిద్ధాంతాలను ఆశయాలను ఇంటింటికి తెలియజేస్తూ, ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ర్యాలీలో జనసైనికులతో పాటు వందల సంఖ్యలో పాచల వలస గ్రామస్తులు పాల్గొనడం జరిగిందిని అన్నారు ర్యాలీ అనంతరం జన సైనికులను గ్రామస్తులను ఉద్దేశించి పడాల అరుణమ్మ మాట్లాడుతూ ప్రస్తుత వైసిపి ప్రభుత్వ విధానాలను ఎండ గడుతూ రేపు రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ ని గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో గజపతి నగరం మండల పార్టీ అధ్యక్షులు మునకాల జగన్, పడాల శరత్ చంద్ర, ఉమ్మడి జిల్లా కార్య నిర్యాహన కమిటీ సభ్యులు మామిడి దుర్గా ప్రసాద్, త్రివేది మురళి, మహేష్, రామారావు, సుంకరి శివ, సుంకరి సత్యం, కే.శ్రీనివాసరావు, జనసైనుకులు, వీర మహిళలు తదితరులు పాల్గొనడం.

పరిసరాల పరిశుభ్రతతో ప్రజా ఆరోగ్యం

విశాలాంధ్ర - వేపాడ : గ్రామాల్లో ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రతంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని సచివాలయ కన్వీనర్, గ్రామ మాజీ ఎంపీటీసీలు దుల్ల సన్యాసిరావు దుల్ల వెంకట రమణలు అన్నారు. మండలంలోని అరిగి పాలెం గ్రామంలో బుధవారం ఇంటింటికి చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో గల 250 ఇల్లులకు గాను 250 చెత్తబుట్టలను ప్రతి ఇంటికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రం చేసి చెత్తను ఈ బుట్టలో వేయాలని ఆ చెత్తను గ్రామానికి చెందిన స్వీపర్లు ఆరు బయట ప్రదేశానికి తరలిస్తారన్నారు. కావున గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యశోద గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

వైసీపీ అరాచక పాలనను ఎండగడతాం : జనసేన నేత గురాన అయ్యలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లాలో వైకాపా నాయకుల అరాచక, అక్రమాలను చెత్త ఊడ్చినట్లు ఊడ్చి, వారిని ఎండగడుతామని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. జనసేన పిఎసి సభ్యురాలుగా నియమితులైన పడాల అరుణ ను బుధవారం జనసేన నేత గురాన అయ్యలు ఆధ్వర్యంలో జన సైనికులు, వీర మహిళలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి...శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా గురాన అయ్యలు మీడియాతో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరం కలిసికట్టుగా పని చేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన-టిడిపి కూటమి విజయమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ప్రభుత్వం కొనసాగిస్తున్న ధమనకాండ నుంచి ప్రజలను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, ప్రజలు ఎన్నికల్లో వైసీపీకు దిమ్మతిరిగే తీర్పు ఇచ్చేందుకు ఎదురుచూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు ఆదాడ మోహన్ రావు, డి.రామ చంద్రరాజు, మాతా గాయిత్రి, పితాల లక్ష్మీ, దుప్పాడ జ్యోతి, రవితేజ, రవీంద్ర, పిడుగు సతీష్, చక్రవర్తి, అడబాల వేంకటేష్, దుప్పాడ నరేష్, ఎమ్.పవన్ కుమార్, వజ్రపు నవీన్ కుమార్, పృథ్వీ భార్గవ్, కంది సురేష్ కుమార్, వెంకట రమణ, మధు, తదితరులు పాల్గొన్నారు

గిరిజన సాగు చేస్తున్న భూములు పట్టాలివ్వాలి

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మండలం పెదమరికి పంచాయతీ శివందరవలస గిరిజన గ్రామ పరిధిలో గిరిజన సాగు చేస్తున్న భూములు ఇంతవరకు పట్టాలు ఇవ్వలేదని వారికి పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి. సంగం కోరారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని జీవో పాస్ చేశారని అలాగే అన్నిచోట్ల రీసర్వే జరుగుతుంది కానీ మన్యం జిల్లాలో సంబంధిత అధికారులకు అనేక రకాలుగా కలవడం జరిగిందని ఆర్డిఓ ను, పార్వతీపురం తహసిల్దార్ ను కలసి అనేకసార్లు వినతిపత్రం అందించామని అయినా ఇప్పటివరకు గిరిజనులకు ఎటువంటి పట్టాలు ఇవ్వలేదన్నారు. నేటికీ నాలుగు సంవత్సరాలుగా తహశీల్దార్ ను కలుస్తూనే ఉన్నామని అసలు గిరిజనులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అలాగే పార్వతీపురం నియోజకవర్గం శాసనసభ్యులు అలజంగి జోగారావుని కూడా కలవడం జరిగిందని ఆయన గిరిజనుల పట్ల సానుకూలంగా స్పందించి ఎమ్మార్వో కు ఫోన్ చేసి చెప్పడం జరిగిందని గిరిజనులకు పట్టాలి ఇవ్వమని కానీ ఎమ్మార్వో ఇప్పటివరకు ఎటువంటి పట్టాలు గిరిజనులకు అందజేయలేదన్నారు. ఇప్పటికైనా ఎమ్మార్వో గిరిజనుల పట్ల సానుకూలంగా స్పందించి పట్టాలిస్తారని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మెల్లిక చిన్నారావు, కొండగొర్రి శశిరేఖ, వడ్రకు ప్రమీల, నిమ్మక సూరన్న, గరుగుబిల్లి భారతి, తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ ఎడ్యుకేషనల్ ఎచీవ్మెంట్ సర్వే పై అవగాహన



విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో బుదవారం స్థానిక విద్యా వనరుల కేంద్రం బితేర్లాం యందు తే 03.11.2023 న నిర్వహించబోవు ఎస్ఈఏఎస్ (స్టేట్ ఎడ్యుకేషనల్ ఎచీవ్మెంట్ సర్వే)నిర్వహణ గూర్చిన అవగాహనా సమావేశం ఎంపిడివో ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఈఏఎస్ బి సర్వే పరీక్షల నిమిత్తం ఎంపిక కాబడిన 21 స్కూల్స్ యొక్క ప్రధాన ఉపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎమ్‌లు, సీఆర్‌పీలు, ఎమ్ ఆర్సీ స్టాఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంవిడిఓ ఎస్. రామకృష్ణ ఎస్ ఈ ఏ ఎస్ సర్వే నిర్వహణ పగడ్బందీగ ,నిబంధనలకు లోబడి నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిలను గుర్తించి, మెరుగు పరుచుకొనేందుకు ఈ విధమైన సర్వేలు ఉపయోగ పడతాయి అని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్ఈఓ 12 జే. తిర్నాధరావు, ఆర్.పాపారావు ఎస్ఈఏఎస్ సర్వే నిర్వహణ కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవా లి, విద్యార్థుల చే ప్రాక్టీస్ టెస్ట్ లు ఏవిధంగా చేయించాలి అనే అంశాల పై అవగాహన కల్పించారు. ఈ సర్వే నిమిత్తం ఎంపిక కాబడిన 21 స్కూల్స్ లో చదివే 3,6,9 తరగతుల విద్యార్థుల అభ్యసన స్థాయిలు ఈ సర్వే ద్వారా మదింపు జరుగుతుందని వివరించారు. కనుక ఈ దసరా సెలవులులో కూడా నమూనా ప్రశ్న పత్రాలను ఉపాధ్యాయులు ద్వారా రూపొందించి, విద్యార్థుల చే ప్రాక్టీస్ చేయించాలని సూచించారు.దీని కోసం వాట్సప్ గ్రూప్స్ కూడా ఏర్పాటు చేయాలి అని వివరించారు.

శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో 'నాభూమి - నాదేశం'

విశాలాంధ్ర - తెర్లాం : తెర్లం మండలంలో శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో "నాభూమి - నాదేశం "కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎన్ ఎస్ ఎస్ (పిఓ), వాలంటీర్స్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, సి హెచ్ తిరుపతి రావు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.ప్రిన్సిపల్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన సమరయోధులు గురించి మాట్లాడారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడి తలపెట్టిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషదాయకం అని అన్నారు. యువత ఉన్నతంగా ఎదిగి దేశ ఖ్యాతిని మరింత పెంచాలన్నారు. ఎన్ ఎస్ఎస్, పిఒ తేంటు రామారావు మాట్లాడుతూ "నాదేశం - నా మట్టి" యొక్క ఆవశ్యకతను వివరిస్తూ, యువత ఇ టు వంటి కార్యక్రమంలో పాల్గొంటూ దేశభివృదిలో భాగస్వాములు కావాలన్నారు.